

నవంబర్ 6 నుంచి 'జనం బాట'

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నాలుగున్నరేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలన వైఫల్యాలను వివరించేందుకు ఈ ఏడాది నవంబర్ 6 నుంచి సిపిఐ ఆధ్వర్యంలో జనం బాట కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు తెలిపారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా? ఈ అరాచక పాలన ఎప్పుడు పోతుందా? అని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. దశల వారి మద్యనిషేధం చెప్పిన సిఎం ఈ నాలుగున్నరేళ్ల పాలనలో మద్యం మాఫియా ద్వారా పాలన సాగించారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు 15 రోజులపాటు ప్రతి వార్డులో ప్రతి వ్యక్తిని కలవాలని సూచించారు. ఈ సమావేశంలో జట్లు సంఘం అధ్యక్షులు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కుండ్రపు రాంబాబు, నగర కార్యదర్శి వి కొండలరావు, సహాయ కార్యదర్శి సప్ప రమణ పాల్గొన్నారు.

నాడు ఘనం..నేడు దయనీయం...

- గోదావరి రైల్వే స్టేషన్‌ను వెంటాడుతున్న నిర్లక్ష్యం
- రైళ్ల హాల్టులు తగ్గడంతో తప్పని తిప్పలు
- రాత్రి వేళల్లో ప్రయాణికులకు భద్రతా కరువే



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

గతం ఎంతో ఘనం ప్రస్తుతం దయనీయం అనే మాటకు నగరంలోని గోదావరి రైల్వే స్టేషన్ దర్పణం పడుతోంది. గతంలో నిత్యం ప్రయాణికుల రాకపోకలతో ఈ రైల్వే స్టేషన్ సందడిగా ఉండేది. ప్రస్తుతం రైళ్ల హాల్టులు తగ్గిపోవటంతో ఆ నాటి పరిస్థితులు కనుమరుగయ్యాయి. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం నగరం నుంచి విశాఖపట్నం, విజయవాడ వైపు రైళ్లలో ఎక్కువమంది రాకపోకలు సాగిస్తుంటారు. నగర నడిబొడ్డున ఉన్న గోదావరి స్టేషన్ నుంచే అధిక శాతం ప్రయాణికులు ఇక్కడి నుంచే రైళ్లు ఎక్కేవారు. ఇప్పుడా పరిస్థితి కన్పించడం లేదు. ముఖ్యమైన రైళ్లలో కొన్నింటికి ఇక్కడ హాల్ట్ లేకపోవడం, మరికొన్ని సమయానుకూలంగా లేకపోవడంతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. లేదా వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రధాన స్టేషన్‌కు వెళ్లాల్సి వస్తోంది. గతంలో ఈ స్టేషన్ నుంచి 7 నుంచి 8 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేవారని అంచనా. అయితే ప్రస్తుతం ఆ సంఖ్య 1500లకు మించడం లేదు. పుష్కరాలు, ప్రతి ఏటా జరిగే మహాశివరాత్రి వంటి పర్వదినాల్లో గోదావరి ఘాట్లలో స్నానాలు చేసేందుకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే యాత్రికులతో ఈ స్టేషన్ కళకళలాడేది. ప్రధాన రైల్వేస్టేషన్ తర్వాత రాజమహేంద్రవరం నగరం మధ్యలో ఉన్న గోదావరి స్టేషన్‌కు రద్దీ కూడా ఘననీయంగా ఉండేది. ముఖ్యంగా వివిధ గ్రామీణ ప్రాంతాల నుంచి పాలు, కూరగాయలు నగరానికి తీసుకొచ్చే చిరు వ్యాపారులు, చదువుల నిమిత్తం ఉమ్మడి ఉదయ గోదావరి జిల్లాల నుంచి వచ్చే విద్యా ర్థులు, ఉద్యోగులు ఇక్కడి నుంచే పాసింజర్లు జైళ్లలో రాకపోకలు సాగించేవారు. అలాంటి నేడు ఈ స్టేషన్ వెలవెలబోతోంది.

రైళ్ల హాల్టులు క్రమంగా కుదింపు

ప్రస్తుతం ఎక్స్ ప్రెస్, ప్యాసింజర్ రైళ్లు కేవలం 11 మాత్రమే ఆగుతున్నాయి. గతంలో సుమారు 15 వరకూ ఆగేవి. కాకినాడ, రాజమహేంద్రవరం వైపు నుంచి ఈ స్టేషన్ మీదుగా విజయవాడ వైపు నడిచేవి రోజూ మూడు రైళ్లకు మాత్రమే ఈ స్టేషన్‌లో హాల్ట్ ఉంది. రాజమహేంద్రవరం నుంచి విజయవాడ జంక్షన్ వెళ్లే విజయవాడ మెము ప్రత్యేక రైలు అర్ధరాత్రి వాటిన తర్వాత 1.27 గంటలకు ఇక్కడికి వస్తుంది. కాకినాడ పోర్టు నుంచి విజయవాడ జంక్షన్ వెళ్లే మెము ఎక్స్ ప్రెస్ తెల్లవారుజాము 5.44, రాజమహేంద్రవరంస్టేషన్ నుంచి విజయవాడ జంక్షన్‌కు వెళ్లే విజయవాడ మెము ఎక్స్‌ప్రెస్ సాయంత్రం 6.30 గంటలకు వస్తుంది. ఈ మధ్యలో గోదావరి స్టేషన్ నుంచి విజయవాడ వైపు వెళ్లే ఏ రైలు ప్రయాణికులకు అందుబాటులో లేదు. విజయవాడ వైపు నుంచి వచ్చేవి ఎనిమిది రైళ్లు మాత్రం ఇక్కడ ఆగుతున్నాయి. మచిలీపట్నం నుంచి. విశాఖపట్నం జంక్షన్ వెళ్లే విశాఖ ఎక్స్ ప్రెస్ అర్ధరాత్రి. 1.21. చెంగల్పట్టు జంక్షన్-కాకినాడ పోర్టు వెళ్లే సర్కార్ ఎక్స్‌ప్రెస్ తెల్లవారుజాము 5:18. విజయవాడ ఇంక్షన్-రాజమహేంద్రవరం మెము ప్రత్యేక రైలు. ఉదయం 7.00, అలప్పుజ ధన్బాద్ జంక్షన్ ధన్బాద్ - బొకారో ఎక్స్ ప్రెస్ ఉదయం 7.14. తిరుపతి-కాకినాడ టౌన్ ఎక్స్ ప్రెస్ 8.30, గుంటూరు, జంక్షన్-విశాఖ పట్నం జంక్షన్ సింహాద్రి ఎక్స్‌ప్రెస్ 11.14, విజయవాడ జంక్షన్- కాకినాడ టౌన్ మెము ఎక్స్‌ప్రెస్ 9.05, విజయవాడ జంక్షన్- రాజమహేంద్రవరం మెము ఎక్స్‌ప్రెస్ 10.05 గంటలకు ఆగుతున్నాయి.

ప్రయాణికుల భద్రతకూ తప్పని ఇబ్బందులు

ప్రయాణికుల భద్రతకూ ఇబ్బందులు తప్పటం లేదు. తూర్పువైపు గతంలో ఉన్న బుకింగ్ కౌంటర్ ప్రస్తుతం అందుబాటులో లేదు. దీంతో ప్రయాణికులు టికెట్ల కోసం పశ్చిమ వైపు కౌంటర్‌కు వెళ్లక తప్పటం లేదు. అయితే రాత్రీ పగలు తేడా లేకుండా బిచ్చగాళ్లు ప్లాట్‌ఫామ్‌లపై కాలిబాట వంతెన, సబ్ వేలో తిష్ట వేస్తున్నారు. రైల్వే స్టేషన్ ఆవరణను అపరిశుభ్రం చేస్తున్నారు. ఈ స్టేషన్‌లో పార్కింగ్ చేసిన వాహనాల నుంచి పెట్రోల్ దొంగిలించడం పరిపాటిగా మారింది. ఇటీవల స్టాండు ఏర్పాటు చేయటంతో ఈ పరిస్థితిలో మార్పు వచ్చింది. మరో వైపు రాత్రివేళల్లో అసాంఘిక శక్తులకు ఈ స్టేషన్ అడ్డాగా మారింది. రాత్రి వేళల్లో స్టేషన్‌లో దిగి మెయిన్ రోడ్డుకు వెళ్లేందుకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని పోలీసుల గస్తీ పెంచడంతోపాటు ఆ మార్గంలో వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేయాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సిఎం పర్యటనా ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - రాజానగరం



సిఎం పర్యటనా ఏర్పాట్లును పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అక్టోబర్ 26వ తేదీ గురువారం రాజానగరం మండలం దివాన్ చెరువు గ్రామంలో జరిగే ప్రయివేటు కార్యక్రమానికి రానున్నారు. దివాన్ చెరువు సమీపంలోని డిబివి రాజు లే అవుట్ వద్ద హెలిపాడ్, రూట్ మ్యాప్ పాయింటింగ్‌లను కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, ఎస్‌పి పి.జగదీష్, ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, ఇతర అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివాన్ చెరువు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రయివేటు కార్యక్రమంలో సిఎం పాల్గొంటున్న నేపథ్యంలో ముందస్తు భద్రతా ఏర్పాట్లపై క్షేత్ర స్థాయిలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలన చేసి, దిశా నిర్దేశం చేశామన్నారు. సిఎం పర్యటనను విజయవంతం కావడంలో అధికారులు పూర్తి సమన్వయం సాధించడం ముఖ్యమన్నారు. ఈనెల 26 గురువారం ఉదయం 10.15కు తాడేపల్లి నుంచి 10.25కి హెలికాప్టర్‌లో బయలుదేరి 11.15కు దివాన్ చెరువు డిబివి లే అవుట్‌కు చేరుకుంటారని తెలిపారు. ప్రజాప్రతినిధులతో మాట్లాడిన అనంతరం 11.30కి వేదిక వద్దకు చేరుకుని రిసెప్షన్‌లో పాల్గొంటారు. అక్కడ నుంచి ఉ.11.45 కు బయలుదేరి హెలిప్యాడ్ వద్దకు ఉ.11.50 కు చేరుకుని, తదుపరి ఉ.11.55 కు హెలికాప్టర్ ద్వారా బయలుదేరి తాడేపల్లికి మ.12.55 కు చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, ఆర్‌డిఒ ఎ.చైత్ర వర్షిణి, సిఎం సెక్యూరిటీ అధికారులు ఎఎన్.రంగబాబు, పి ఎం రాజు, ఆర్ అండ్ బి అధికారి ఎస్‌బివి రెడ్డి, డ్వామా పిడి పి. జగదాంబ, డిఇ బివివి మధుసూధన్, స్థానిక ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అభ్యున్నతే టిడిపి లక్ష్యం: గోరంట్ల

ప్రజాశక్తి - కడియం



వృద్ధురాలికి వివరిస్తున్న ఎంఎల్ఎ గోరంట్ల

రాష్ట్ర ప్రజల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఎంఎల్ఎ, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. మండలంలోని వేమగిరి గ్రామంలో జరిగిన "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ గోరంట్ల స్థానిక టిడిపి నేతలతో కలిసి ఇంటింటికి తిరిగి మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదవాడికి బతకడం భారంగా మారిందని, రాష్ట్రంలో ఉన్న అనేక సంపదలను జగన్ అండ్ కో టీమ్ దోచుకుంటుందని మండిపడ్డారు. చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజల కోసం అని ముఖ్యంగా మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించారని, తల్లికి వందనం, దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం వంటివి కల్పించారని, యువతకు నిరుద్యోగ భృతిని ప్రవేశపెట్టారని గోరంట్ల అన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి, వైసిపి ప్రభుత్వం, నాయకులు రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు గుత్తుల కృష్ణ, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్, తూర్పుగోదావరి జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పితాని శివరామకృష్ణ, మచ్చేటి ప్రసాద్, బొల్లాడి జాన్, యనమదల గోవింద రాజు, పాల్గొన్నారు.

రవళి స్పిన్నర్స్‌లో ఆయుధ పూజ

ప్రజాశక్తి - పెరవలి

ఖండవల్లి గ్రామం జాతీయ రహదారి పక్కన ఉన్న రవళి స్పిన్నర్స్ లో విజయదశమి సందర్భంగా ఎంఎల్‌సి వంక రవీంద్ర నాథ్, వంక రాజకుమారి దంపతులచే సోమవారం ఆయుధ పూజ నిర్వహించారు. అనంతరం కార్మికులతో కలిసి ఫ్యాక్టరీ ఆవరణలో దసరా ఉత్సవాలను ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలు అభివృద్ధి లోకి రావాలని,. కార్మికులకు మరింతగా ఉపాధి అవకాశాలు పెరగాలన్నారు. చెడుపై విజయం సాధించడానికి దసరాగా జరుపుకోవడం మన ఆనవాయితీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ ఆలయాన్ని సందర్శించిన ఎంపి

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు ఒలుగుంట (శెట్టిబలిజ సంఘం) కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయాన్ని ఎంపి మార్గాని భరత్ సందర్శించారు. ఆలయ ప్రాంగణంలో 1008 మహిళలచే కుంకుమ పూజన నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళకు ఎంపి కుంకుమను పంపిణీ చేశారు. సందర్భంగా ఎంపి దుర్గాదేవి సహస్ర నామార్చన పారాయణం చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎంపి భరత్‌ను ఘనంగా సత్కరించారు. అలయ సంఘం పెద్దలు పాల్గొన్నారు.



కేక్‌ను కట్ చేస్తున్న మాజీ ఎంఎల్ఎ శేషారావు

ఘనంగా ప్రభాస్ పుట్టిన రోజు వేడుక

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ప్రముఖ సినీ నటుడు, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలు మండలంలోని వెలగదుర్రులో ఘనంగా నిర్వహించారు. 43 కేజీల భారీ కేకును నిడదవోలు మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు కట్ చేసి అభిమానులకు పంచి, ప్రభాస్ అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్‌గా పిలవబడుతున్న ప్రభాస్ రానున్న పుట్టినరోజులోగా వివాహం చేసు కోవాలని చమత్కరించారు. ప్రభాస్ వయసు 43 సంవత్సరాలు గనుక 43 కేజీల కేకును తయారు చేయించినట్లు అభిమాని మంతెన సతీష్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, అభిమానులు, పాల్గొన్నారు.

చాగల్లులో అన్న సమారాధన

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామ దేవత పాటమ్మ గుడి (కొత్త దేవాలయం) వద్ద దసరా ఉత్సవాలు ముగింపు సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు అన్నసమారాధనలో పాల్గొన్నారు.

దేవీచౌక్‌లో కలెక్టర్ దంపతుల పూజలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



భవాని చిత్రపటాన్ని అందుకుంటున్న కలెక్టర్ దంపతులు

చెడుపై మంచి సాధించిన విజయంకు మారు పేరుగా ప్రతి ఏటా దసరా నవరాత్రులు జరుపుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలత అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక దేవిచౌక్‌లో బాలాత్రిపుర సుందరి దేవి ఆలయంలో కుటుంబ సభ్యులుతో కలిసి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. జిల్లా ప్రజలు సుఖ: సంతోషాలతో ఉండాలని అమ్మవార్లని కోరుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం మంచి అనుభూతిని కల్గించిందని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు కలెక్టర్ దంపతులకు స్వాగతం పలికి, అమ్మవారి సన్నిధిలో పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని బహూకరించారు.

వంగవీటి రంగా అందరివాడు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం



వృద్ధిరాలి నుంచి ఆశీర్వాదం తీసుకుంటున్న నరేంద్ర

వంగవీటి మోహన రంగా అందరి వాడు అని రాధా రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు వంగవీటి నరేంద్ర అన్నారు. మండలంలోని చివటం గ్రామంలో శ్రీకృష్ణదేవరాయ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రంగ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. తొలుత 8 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించి, గజమాలతో అలంకరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంకల్పం ఉంటే యువత ఏదైనా సాధించవచ్చున్న దానికి ఉదాహరణగా చివటం రంగా అభిమానులు నిలిచారని అన్నారు. అతి స్వల్ప కాలంలోనే విగ్రహావిష్కరణ ఆలోచన, ఆవిష్కరణ జరగటం నిదర్శనం అన్నారు. రంగ అభిమానులు శుభకార్యాలకు పిలిస్తే తాను రాలేకపోవచ్చు నేమో కానీ వారికి ఏమైనా కష్టం కలిగితే తప్పనిసరిగా హాజరయ్యేందుకు ఎప్పుడూ ముందుంటానని తెలిపారు. రంగా కులమతాలకు, వర్గాలకు అతీతంగా ప్రతి పేదవానికి తన సహాయ, సహకారాలు అందించిన మహోన్నత వ్యక్తని కీర్తించారు. ఈ కార్యక్రమంలో కొఠారు సత్యనారాయణ, కుదప రమేష్, వేముల వెంకట సత్యనారాయణ, నార్ని రామకృష్ణ, కాకర్ల కరుణాకర్, శ్రీకృష్ణదేవరాయ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

దాల్ మిల్లును ప్రారంభించిన మంత్రి వనిత

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లులో శ్రీ వెంకట దుర్గాసాయి గణేష్ దాల్ మిల్లును మంత్రి తానేటి వనిత ప్రారంభించారు. ఈ మిల్లు ఏర్పాటుతో స్థానికంగా 50 మందికిపైగా ప్రత్యక్షంగా ఉపాధి కల్పించిన మిల్లు యజమాని పెంజర్ల నాగ వెంకట సత్య సూర్య వినాయక వరప్రసాద్ (గణేష్)ను హోంమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మద్దిపాటి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - దేవరపల్లి

మండలంలోని పల్లంట్ల గ్రామంలో దసరా పండుగ సందర్భంగా శ్రీ కనకదుర్గ, బోగులమ్మ, శివాలయాల్లో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక పూజలు చేశారు. రాబోయే రోజుల్లో ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూచిపూడి చక్రవర్తి, కూచిపూడి బాబ్జి, పిచ్చుకల వెంకటేశ్వరరావు, గన్నమని కృష్ణ, ముమ్మిడి సత్యనారాయణ, సుబ్బరాజు, ఉప్పులూరి రాము, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో జగనాసుర దహనం

ప్రజాశక్తి - గోకవరం

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మండల కేంద్రమైన గోకవరంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు జగనాసుర దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. సైకో పోవాలి పేరు ఉన్న కరపత్రాలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. సైకో పోవాలని సైకిల్ రావాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మంగరౌతు రామకృష్ణ, పాలూరి బోసుబాబు, గునిపే భరత్, పోసిన ప్రసాద్, బత్తుల సత్తిబాబు, చింతల రామకృష్ణ, జక్కల చిన్ని, ఆచంట రాజు, పైల శ్రీనివాసరావు, నందికాళ్ళ చిట్టిబాబు, గునుపే భాను చంద్ర, చీకట్ల రాజు, చోడిశెట్టి గోపీనాథ్ గుప్తా, కొల్లపు చంటి, రాపాక ఝాన్సీ, పాలాడి శ్రీనివాసరావు, మింది నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల ప్రారంభం

ప్రజాశక్తి - దేవరపల్లి

మండలంలోని యాదవోలు గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను గోపాలపురం జనసేన పార్టీ నాయకులు దొడ్డిగర్ల సువర్ణ రాజు, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్ మద్దిపాటి వెంకట రాజు ప్రారంభించారు. జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను 25వ తేదీ వరకూ జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి జనసేన పార్టీ మండల అధ్యక్షులు కట్నం గణేష్, టిడిపి నాయకులు నూతనపాటి శ్రీను, జనసేన పార్టీ మండల కార్యదర్శి సున్నం రాజు, తదితరులు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో సేవలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



ఆసుపత్రి ప్రారంభోత్సవ సూచికగా జ్యోతిప్రజ్వలన చేస్తున్న డాక్టర్ గన్ని, తదితరులు

అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు ఉండేలా దృష్టి సారించాలని పలువురు వైద్యులు సూచించారు. నగరంలోని దానవాయిపేటలో గంగా ఎమర్జెన్సీ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ (జెమ్స్)ను జిఎస్ఎల్ మెడికల్ కాలేజీ ఛైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు ప్రారంభించారు. ఫ్యామిలీ ఫిజిషియన్ డాక్టర్ పిల్లాడి ఎస్‌విటిఆర్‌కె.పరమహంస తనయుడు డాక్టర్ పిల్లాడి వివేకానంద చైతన్య, కోడలు ఎస్.కమల సారధ్యంలో హాస్పటల్ ఏర్పాటు అయ్యింది. ఈ సందర్భంగా మెడికల్ ఐసియు విభాగాన్ని కోయంబత్తూరు కెజి.హాస్పటల్ చీఫ్ అనస్థీషియాలజిస్టు డాక్టర్ ఆర్.సెంథిల్ కుమార్ ప్రారంభించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను నగరంలోని ప్రముఖ వైద్యులు కంటే దుర్గ, ఎన్.రామరాజు, బి.వెంకటరాజు, ఎ.శ్రీనివాసులు, సి.హెచ్.ఎం.గుప్తా, వై.ఎస్.గురుప్రసాద్, టి.వి.నారాయణరావు, కె.వి.చౌదరి, ఆర్ఎస్.చలం, దాట్ల భాస్కరరాజు, కందుల సాయి, పిడుగు విజయభాస్కర్, కె.విజయకుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్, డాక్టర్ భాస్కర్ చౌదరి, డాక్టర్ గంగా కిషోర్, డాక్టర్ కర్రి రామారెడ్డి, డాక్టర్ రమేష్ కిషోర్, డాక్టర్ సతీష్, డాక్టర్ నేమాని సత్యనారాయణ, డాక్టర్ జి.వీరభద్రస్వామి, డాక్టర్ విశేష్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో నగర ప్రముఖులు చక్కా త్రినాథ్, రెడ్డి రాజు, ఆనంద్ కుమార్ జైన్, పిల్లాడి రుద్రయ్య, ఆసుపత్రి వైద్య బందం డాక్టర్ బి.స్పందన, డాక్టర్ బోడా రవికిరణ్, డాక్టర్ పిఆర్ఎస్.తులసి, డాక్టర్ కొల్లా వెంకటేష్, డాక్టర్ రమ్యకృష్ణ, పివిఎస్.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి క్లస్టర్ ఇన్‌ఛార్జుల నియామకం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పార్టీ క్షేత్రస్థాయి పటిష్టతలో భాగంగా అధిష్టానం రాజమహేంద్రవరం నగర నియోజకవర్గం పరిధిలో నాలుగు క్లస్టర్ ఇన్‌ఛార్జులను నియమిస్తూ అధిష్టానం ఆదేశాలు జారీ చేసిందని వైసిపి నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి తెలిపారు. క్లస్టర్ ఇన్‌ఛార్జులుగా కొత్త విజయ రాజ్యలక్ష్మి, బర్రె కొండబాబు, మానే సూర్యచంద్రరావు (దొరబాబు), సీరపు గణేష్ చంద్రారెడ్డి (గణేష్)లను నియమించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ సూచనతో వీరిని రాష్ట్ర పార్టీ నియమించినట్లు ఆయన వెల్లడించారు.

వైసిపి టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సతీష్

ప్రజాశక్తి - తాళ్లపూడి

వైసిపి టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తాళ్లపూడి మండలానికి చెందిన గొంతి సతీష్ ఎంపికయ్యారు. సతీష్ మండలంలోని గజ్జరం పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తూ వైసిపి టిఎఫ్ తాళ్లపూడి మండల శాఖకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. నూతనంగా నియమితులైన సతీష్‌ను జిల్లా అధ్యక్షులు కవల వెంకట్రావు, మండల ఉపాధ్యాయులు అభినందించారు.

కుందుల ఆధ్వర్యంలో 'బాబుతో నేను'

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని మల్లేశ్వరం గ్రామంలో బాబుతో నేను, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. టిడిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి చంద్రబాబు అక్రమ అరెస్టు తీరును ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఆ కమిటీకి వాళ్లనే ఎక్కువ మంది సభ్యులుగా ఎన్నుకోవాలని డిమాండ్ చేస్తున్నారు సార్..!!!

నవంబర్ 1 నుంచి 'వై ఎపి నీడ్స్ జగన్'



క్లస్టర్ ఇన్‌ఛార్జులతో మాట్లాడుతున్న డాక్టర్ గూడూరి శ్రీనివాస్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నవంబర్ ఒకటి నుంచి ఎంపికి జగన్ ఎందుకు కావాలి? అనే సంస్థగత కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందని, ప్రతిష్టాత్మంగా పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని వైసిపి సిటి కో-ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వైసిపి నగర అధ్యక్షులు అడపా శ్రీహరి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎపి కి జగనే ఎందుకు కావాలి అంటే..స్కామ్‌లు లేని పారదర్శక పాలన చేస్తున్నందుకు..అవినీతి, లంచాలు లేకుండా అర్హులకు పింఛన్లు అందిస్తున్నందుకు అని చెప్పాలన్నారు. మన జగన్మోహన్ రెడ్డి సిఎం అయిన ఈ నాలుగున్నరేళ్లలో ఎన్నో విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టారన్నారు. పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చారన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేశారని, గ్రామ, వార్డు సచివాలయాలను ప్రజలు ముంగిటకు తీసుకొచ్చారని, గ్రామీణ ప్రాంతాల్లో 92 శాతం, పట్టణ ప్రాంతాల్లో 87 శాతం కుటుంబాలకి మంచి చేసినందుకే ఎపికి జగన్ కావాలన్నారు. ఈ సమావేశంలో క్లస్టర్ అధ్యక్షులు మజ్జి అప్పారావు, పోలు విజయలక్ష్మి, క్లస్టర్, డివిజన్ ఇన్‌ఛార్జులు మార్తి లక్ష్మి, కుక్కా తాతబ్బాయి, నగేష్ చంద్రారెడ్డి (గణేష్), కంచుమర్తి చంటి, దాసి వెంకట్రావు, బల్ల శ్రీనివాసరావు, దుంగ మంగా, లంక ప్రసాద్, సయ్యిద్ గౌస్ మొహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారానికి నల్లమిల్లి శ్రీకారం



ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంఎల్ఎ రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - బిక్కవోలు

విజయదశమి సందర్భంగా మండలంలోని తొస్సుపూడి గ్రామం నుంచి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎంఎల్ఎ నల్లమిల్లి మూలారెడ్డి నాయకత్వంలో ఏ కార్యక్రమం తలపెట్టిన విజయదశమి రోజున తొస్సుపూడి నుంచి ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుందని, అందుకే ఎన్నికలకు సమాయత్తం కావాలని నారా లోకేష్ పిలుపుమేరకు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. టిడిపి కార్యకర్తలను పక్కదోవ పట్టించడానికే చంద్రబాబు అరెస్టు చేశారని విమర్శించారు. టిడిపికి ఓటు వేయవలసిన అవశ్యకతను గడపగడపకు తిరిగి ప్రజలకు వివరిస్తావని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో కేబుల్ ఆపరేటర్ మృతి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం-వేమగిరి కెనాల్ రోడ్డులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కేబుల్ ఆపరేటర్ శీలం సత్య నారాయణ(48) మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు సత్యనారాయణ ధవళ్వేర్యంలో బ్యారేజీ కాలనీ వద్ద కేబుల్ ఆపరేటర్‌గా ఉంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మంగళవారం విధుల్లో భాగంగా వేమగిరిలో కేబుల్ కనెక్షన్ ఇచ్చేందుకు ఉదయం 9 గంటల ప్రాంతంలో స్కూటర్‌పై బయలు దేరాడు. ఆయన బ్యారేజీ సమీపంలో చేపలమార్కెట్ చెంతకు చేరే సరికి అదుపుతప్పి పడిపోయాడు. ఈ సమయంలో రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న ఆర్‌టిసి బస్సు అతని తలపై నుంచి వెళ్లిపోవడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

విద్యుదాఘాతంతో వలస కూలీ మృతి

ప్రజాశక్తి-ఆలమూరు

విద్యుత్ షాక్‌కు గురై వలస కూలి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం జిలియాకిలిలోని ఫఖిరాలపాలా గ్రామానికి చెందిన ఆలీహల్దార్(41) మండలంలోని సందిపూడిలో కనకదుర్గ బ్రిక్స్ బట్టీలో వలస కూలీగా పని చేసుకుంటున్నాడు. యథావిధిగా సోమవారం వేకువజామున లేచి తన పనిని చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో ఆలీ పడుగు నుంచి మట్టిని తీసుకుని వస్తూ పక్కనున్న విద్యుత్ లైట్ స్తంభాన్ని పట్టుకున్నాడు. అప్పటికే ఆ పోల్ షార్ట్ సర్క్యూట్‌తో ఉండటంతో విద్యుత్ షాక్‌కు గురై ఆలీ మృతి చెందాడు. ఈ మేరకు బట్టీలో కార్మికుడు తోరాటి సతీష్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీను నాయక్ తెలిపారు.

ఇద్దరిపై కేసుల నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

రెండు వర్గాలు ఒకరికొకరు కవ్వింపు చర్యలకు పాల్పడి కొట్టి గాయపరుచుకున్న సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ప్రకారం మండలంలోని పేరవరం గ్రామం ఎస్‌సి పేటకు చెందిన కొమ్మర సత్యచంద్ర పాండియన్, ములగలేటి ప్రభాకర్ రావు వర్గీయులు ఈనెల 23వ తేదీన మట్టి సమస్యపై ఇరు వర్గాలకు మాట మాట పెరిగి దుర్భాషలాడుకుని ఒకరిపై ఒకరు దాడి చేసుకుని గాయపరచుకున్నారు. ఈ నేపథ్యంలో కొమ్మరి సత్య పాండియన్, మొలగలేటి ప్రభాకర్ రావు ఇద్దరుకు గాయాలయ్యాయి. వీరిద్దరూ రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్నారు. ఇద్దరూ ఇచ్చిన ఫిర్యాదులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి వై.కిరణ్ కుమార్ తెలిపారు.



రోడ్ ప్రమాదంలో మృతి చెందిన మీసాల అరుణ

ట్రాక్టర్ ఢీ కొని అక్క మృతి.. చెల్లికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం ఎడిబి రోడ్డులో స్కూటర్‌పై వెళ్తున్న అక్కా చెల్లెళ్లను ట్రాక్టర్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అక్క అక్కడికక్కడే మృతి చెందగా, చెల్లెలు తీవ్ర గాయాలతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. రాజానగరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. రంగంపేట మండలం ఎస్‌సి రాజాపురం గ్రామానికి చెందిన మీసాల అరుణ(28) తన చెల్లెలు మీసాల శ్రీవిద్య ఇద్దరు స్కూటీ మోటారు సైకిల్ పై రాజమహేంద్రవరం ఇస్కాన్ గుడికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తున్నారు. రాజానగరం ఎడిబి రోడ్‌లో పుల్లల లోడుతో ట్రాక్టర్‌కు అదనంగా మరో ట్రక్‌ను తగిలించి వెళ్తుంది. ఇది ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి మీసాల అరుణ స్కూటీ మోటారు సైకిల్‌ను ఢీ కొట్టి ఆమె నడుంపై నుంచి ట్రాక్టర్ వెళ్లింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. స్కూటీపై వెనక కూర్చున్న చెల్లెలు శ్రీ విద్యకు తీవ్ర గాయాలయాలపాలయ్యింది. చికిత్స కోసం ఆమెను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీళ్ళ తండ్రి ఎస్‌టి రాజాపురంలో ప్రస్తుతం ఎంపిటిసిగా కొనసాగుతున్నారు. మతురాలకి ఇద్దరు చిన్న పిల్లలు, భర్త హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. గాయలపాలైన శ్రీవిద్య వాలంటీర్‌గా కొనసాగుతుంది. ఈ మేరకు ఎస్ఐ వై.సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాబోయేది టిడిపి,జనసేన ప్రభుత్వమే...

- ప్రజా సమస్యలపైనే ఉమ్మడి సమావేశంలో చర్చించాం
- నవంబర్ 1నుంచి ఉమ్మడి కార్యాచరణతో ప్రజల్లోకి వెళ్తాం...
- విలేకర్ల సమావేశంలో నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్



జెఎసి సమావేశానికి హాజరైన పవన్‌కళ్యాణ్, నారా లోకేష్ తదితరులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రానున్న 2024 ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అన్నారు. రాజమహేంద్రవరం మంజీరా హోటల్‌లో టిడిపి-జనసేన జెఎసి తొలి సమావేశం అనంతరం వారు విలేకర్లతో మాట్లాడారు. తొలుత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ జెఎసి సమావేశంలో ఉమ్మడిప్రణాళికపై దృష్టి సారించామన్నారు. ప్రజలకు ముందు కావాల్సింది భద్రత, సంక్షేమం, అభివృద్ధి అని వాటిని అందించేందుకు కృషి చేస్తామన్నారు. పదవుల కోసం తర్వాత ఆలోచిస్తామన్నారు. రాష్ట్రానికి వైసిపి అనే తెగులు పట్టుకుందని, జనసేన-టిడిపి కలయికే ఈ తెగులుకు సరైన మందు అని అన్నారు. రేపల్లెలో అత్యంత దారుణంగా 14ఏళ్ల కుర్రాడిని చంపిన వ్యక్తికి కూడా బెయిల్ వచ్చిందని, చంద్రబాబుకు మాత్రం బెయిల్ రాకుండా ప్రభుత్వ అడ్డుకుంటుందన్నారు. రాష్ట్రంలో అరాచకానికి అడ్డుకట్ట వేయాలంటే జనసేన- టిడిపి ప్రభుత్వరం రావాలన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు. అన్ని పార్టీలపైనా ప్రభుత్వం దాడ చేస్తుందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలనివ్వకూడదన్నదే తమ లక్ష్యమన్నారు. 2014లో అనుభవం ఉన్న నాయకుడు ఉండాలని భావించి టిడిపికి మద్దతు ఇచ్చామని, ఇప్పుడు వైసిపి అరాచకాలు, దోపిడీలు, దారుణాల నుంచి ప్రజలను రక్షించుకునేందుకు కలిసివచ్చామన్నారు. వైసిపి ప్రభుత్వం దోచుకోవడమే పనిగా పెట్టుకుందన్నారు. సిపిఎస్ విషయంలో ఉద్యోగులను మోసం చేసిందన్నారు. ఉమ్మడి మేనిఫెస్టోపై దాదాపు 3గంటల పాటు చర్చించామన్నారు. సీనియర్ నేతలు యనమల, మనోహర్ వంటివారితో లోతైన చర్చలు జరిపామన్నారు. 2024లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన తర్వాత రాజమండ్రిలో విజయోత్సవ సభ జరగాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు.

అనంతరం లోకేష్ మాట్లాడారు. జెఎసి తొలి సమావేశంలో వందరోజుల కార్యాచరణపై చర్చించామని తెలి పారు. ఈనెల 29,30,31 తేదీల్లో టిడిపి-జనసేన నాయ కులతో జిల్లా స్థాయిల్లో ఉమ్మడి సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఉమ్మడి మేనిఫెస్టో రూపొందించుకొని నవంబర్ 1నుంచి డోర్ టు డోర్ ప్రచారం ప్రారంభించాలని నిర్ణయించు కున్నామన్నారు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో సామాజిక అన్యాయం జరుగుతోంది. బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలపై పెద్దఎత్తున దాడులు జరుగుతున్నాయన్నారు. తన అక్కను వేధిస్తున్న వాడిని ప్రశ్నించినందుకు అమర్నాథ్‌గౌడ్ అనే కుర్రాడిని వైసిపి నాయకుడు కొడుకు పెట్రోలు పోసి తగుల బెట్టాడన్నారు. బిసి సంక్షేమ పథకాలు రద్దు చేయడంతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో 10శాతం రిజర్వేషన్‌ను వైసిపి ప్రభుత్వం రద్దుచేసిందన్నారు. ఎందరో దళితులను వెంటాడి చంపారన్నారు. దళితులకు రావాల్సిన 27సంక్షేమ పథకాలు కూడా ఈ ప్రభుత్వం రద్దుచేసిందన్నారు. వైసిపి నేతల వేధింపులతో నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుందన్నారు. పలమనేరులో మిస్బా అనే బాలిక ఆత్మహత్య చేసుకుందన్నారు. ఈ ప్రభుత్వం చేతగానితనం వల్ల సాగునీటి ప్రాజెక్టులు గాలికొదిలేసిందన్నారు. గత నాలుగున్నరేళ్లలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. 2.3 లక్షల పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి, నేటికీ ఒక్క పోస్టుకూడా భర్తీ చేయలేదన్నారు. ఉద్యోగాలు, ఉపాధి లేక యువత వలస వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. ప్రజా సమస్యలపై పోరాడిన వారిపై కేసులు పెడుతున్నారన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా వేధిస్తున్నారని తెలిపారు. ఏ తప్పు చేయని చంద్రబాబును 45రోజులుగా జైల్లో పెట్టారన్నారు. ప్రజల తరపున పోరాడటానికి, సమస్యల పరిష్కారానికే టిడిపి-జనసేన జెఎసి ఏర్పాటైందన్నారు. ఇది ఒక చారిత్రాత్మక కలయికేనన్నారు. ఎపికి మంచిరోజులు తీసుకొచ్చే బాధ్యతను తాము తీసుకుంటామన్నారు. ఈనెల 26న తుది ఓటరు లిస్టు అనంతరం ఇంటింటికీ వెళ్లి పరిశీలిస్తామని తెలిపారు. అప్పులు చేసి సంక్షేమం చేయడం కాదు, అభివృద్ధి చేసి సంక్షేమం చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో టిడిపి, జనసేన నాయకులు అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

విజయ్‌భాస్కర్‌కు శిఖామణి పురస్కారం

ప్రజాశక్తి - యానాం

కవిసంధ్య ప్రతి ఏటా సాహిత్యంలో జీవన సాఫల్య కృషికి ఇచ్చే 'శిఖామణి' సాహితీ పురస్కారం-2023 ప్రముఖ నాటక రచయిత, కేంద్ర సంగీత నాటక అకాడెమీ అవార్డు గ్రహీత, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ పూర్వ సంచాలకులు డా.దీర్ఘాశి విజయ్‌భాస్కర్ ఎంపిక అయ్యారు. కవిత్వంలో యువకవులకు ఇచ్చే 'శిఖామణి యువపురస్కారం-2023'కు ప్రముఖ యువకవి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తాడేపల్లిగూడెం, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ సుంకర గోపాల్ ఎంపిక అయ్యారు. ఈ మేరకు అవార్డు గ్రహీతలకు అక్టోబర్ 29 సాయంత్రం 5 గంటలకు విశాఖపట్నం పౌర గ్రంథాలయంలో బేతవోలు రామబ్రహ్మం అధ్యక్షతన జరిగే సభలో పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. అలాగే కవిసంధ్య ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన వివిధ రంగాలకు చెందిన రాచకొండ నరసింహశర్మ, విజయచంద్ర, పేరి రవికుమార్, జీఎస్.చలం, సిహెచ్.రామ్, గుండాన జోగారావు, పి.అమరజ్యోతి, సిరికి స్వామినాయుడు, మల్లిపురం జగదీష్, డాక్టర్ బండి సత్యనారాయణ, డివి.సూర్యారావు, డాక్టర్ ఎల్‌కె.సుధాకర్, డాక్టర్ చప్ప సూర్యనారాయణ, మాధవీ సనారా, మధునా మూర్తిలకు అందించనున్నారు. ఈ సభలో కవిసంధ్య సంపాదకులు, ప్రముఖ కవి డాక్టర్ శిఖామణితో పాటు పుదుచ్చేరి ప్రభుత్వం ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, యానాం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరుగు భాస్కరరెడ్డి తదితర ప్రముఖులు పాల్గొనున్నారు. ఈ పురస్కార కమిటీకి అధ్యక్షులుగా యానాంకు చెందిన ప్రముఖ కవి, కథకుడు దాట్ల దేవదానంరాజు వ్యవహరించానున్నారు

డిపార్ట్‌మెంటల్ టెస్ట్ వాయిదా

అప్పర్ డివిజనల్ క్లర్క్‌కు ఈ నెల 29న నిర్వహించాల్సిన డిపార్ట్‌మెంటల్ పోటీ పరీక్షను డిసెంబర్ 3కు వాయిదా వేసినట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ శాఖ కార్యదర్శి వి. జయశంకర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ మార్పును గమనించాలని ఆయన కోరారు.

1న జాతీయ జెండాను ఎగురవేయాలి

యానాంలో నవంబర్ 1వ తేదీన పుదుచ్చేరి లిబరేషన్ డే సందర్భంగా పుదుచ్చేరి, మాహే, కారేకల్, యానాం రీజియన్లలోని అన్ని పాఠశాలల్లోనూ జాతీయ జెండాను ఎగురవేయాలని పుదుచ్చేరి విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ మునిస్వామి ఉత్తర్వులు జారీ చేశారు. పుదుచ్చేరి విముక్తి దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించాలని కోరారు.

ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

జిల్లా అధ్యక్షునిగా నవీన్‌రాజ్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్

ప్రజాశక్తి - కాకినాడ



నవీన్‌రాజ్



ఎం.లక్ష్మణ్

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(ఎపిడబ్ల్యూజెఎఫ్) కాకినాడ జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా అధ్యక్షునిగా వాతాడ నవీన్ రాజ్, కార్యదర్శిగా ముమ్మిడి లక్ష్మణ్, కోశాధికారిగా ఎమ్‌డి.అధికార్ ఎన్నికయ్యారు. ఫెడరేషన్ కాకినాడ జిల్లా తొలి మహాసభ ఆదివారం కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో రాష్ట్ర నాయకుల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా గత కార్యక్రమాల సమీక్ష, భవిష్యత్ కర్తవ్యాలపై చర్చించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణను రూపొందించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా సిహెచ్‌వివి.సత్యనారాయణ, మీడియా సెక్రెటరీగా పుర్రె త్రినాథ్, లీగల్ అడ్వయిజర్‌గా టి.పృథ్వీరాజ్, ఉపాధ్యక్షులుగా నాయుడు, జి.శోభన్‌బాబు, ఎంవి.రమణ, వీధి గోపీనాథ్, బి.లోవరాజు, ఆనంద్, బి.సురేష్, సహాయ కార్య దర్శులుగా రామకృష్ణ, సురేంద్ర, అలమండ ప్రసాద్, ఎస్.మాధవ్, కె.సత్య, జి.మల్లేశ్వరరావు ఎన్నికయ్యారు. అలాగే సభ్యులుగా అశోక్, కె.రాంబాబు, వి.స్టాలిన్, నానాజీ, బి.తాతాజీ, హసేన్, మదన్, ఎ.ప్రసాద్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

జగన్ పాలనకు అండగా నిలవండి

ప్రజాశక్తి - బిక్కవోలు

సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు ప్రజలు అండగా నిలవాలని ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కోరారు. బిక్కవోలు, మెళ్ళూరు, కాపవరం గ్రామాల్లో రూ.45 లక్షల వ్యవయంతో నిర్మించే కళావేదికలకు ఎంఎల్ఎ మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎంపి నిధులతో కళావేదికలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. అలాగే సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజల వద్దకు పాలన తెచ్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. నిరంతరం సంక్షేమం, అభివృద్ధిని చేపడుతూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న సిఎంపై ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తూ అబాసుపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇటువంటి కుట్రలను వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి జగన్‌ను సిఎంను చేసుకునేందుకు సిద్ధం కావాలన్నారు.

వైసిపిలో బిసి నాయకుల చేరిక

రాజమహేంద్రవరం రూరల్ : ధవళేశ్వరం ఎర్రకొండ క్వారీ కాలువ సెంటర్‌కు చెందిన 10 మంది బిసి నాయకులు వైసిపి రూరల్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ సమక్షంలో వైసిపిలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి చందన ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిసి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పాలిక శ్రీను, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పెయ్యల రాజేష్, తలారి వరప్రసాద్, బిసి నాయకులు బిఎస్ఎస్.మూర్తి, బి. కష్ణమౌలి, పెద్దపాటి సత్యనారాయణ, గన్నవరపు పోసిబాబు, బివి.కుమార్, వి.పణి కుమార్, ప్రకృతి. శ్రీనివాస్, డి.కష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో జగనాసుర దహనం

ఉండ్రాజవరం : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి పిలుపుమేరకు మండలంలోని గ్రామ గ్రామాన మనం చేద్దాం జగనాసుర దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సైకో పోవాలి అంటూ రాసిన ప్లకార్డులను మంటలో వేసి దహనం చేశారు. వెలగదుర్రులో జరిగిన ఈ కార్యక్రమంలో నిడదవోలు మాజీ ఎంఎల్ఎ, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు పాల్గొన్నారు. ఆయన స్వయంగా ప్లకార్డులను మంటలో వేసి జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన అంతమొందించేంత వరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు.



రాజీవ్ గృహకల్ప కాలనీలో సంచరిస్తున్న కుక్కలు

గ్రామ సింహాల స్వైరవిహారం

- బెంబేలెత్తిపోతున్న ప్రజలు
- గుంపులు గుంపులుగా సంచారం
- చర్యలు తీసుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి-మండపేట

పట్టణ, గ్రామీణల్లో కుక్కలు స్వైరవిహారం చేస్తుండటంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. రోడ్డు మీద నడవాలంటే భయపడిపోతున్నారు. ఇటీవల కాలంలో కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయి.

దాడి చేస్తుండటంతో..

పదుల సంఖ్యలో గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ వాహనాదారులు, పాదచారులను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. ద్విచక్రవాహనాల వెనుక పరిగెత్తి వారిపై దాడి చేస్తున్నాయి. దీంతో వాటిని తప్పించుకొనే నేపథ్యంలో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పలు వీధులలో కుక్కలు గుంపులుగా సంచరిస్తుండటంతో ఎప్పుడు ఎవరి మీద దాడి చేస్తాయోనన్న ప్రజలు భయంతో వణికిపోతున్నారు. సుమారు 10 నుంచి 20 కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ విద్యార్థులకు, బాటసారులపై దాడి చేస్తున్నాయి. గతంలో కుక్కల దాడిలో చిన్నారి ఒకరు ప్రాణాలు కోల్పోవడం, పలువురు వీటి దాడిలో గాయపడిన సంఘటనలు ఉన్నాయి. కొన్ని కుక్కలు లపిచ్చి పట్టి తిరుగుతున్నాయని అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా రాత్రి సమయాల్లో ఇవి అరుస్తుండటంతో తీవ్ర భయాందోళన చెందుతున్నామని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని కాలనీల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించకుంటే వీటి దాడికి మరి కొంతమంది గాయలపాలు కాకా తప్పదని ప్రజలు అంటున్నారు. కనీసం కుక్కల సంతానోత్పత్తిని అరికట్టి, వాటి సంఖ్యను తగ్గించే చర్యలు చేపట్టాలని నాయకులను, అధికారులను ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - పెరవలి

పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం పెనుమంచిలి గ్రామానికి చెందిన నక్క మహేష్(18) నక్క విజయ్(35) స్వగ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై ఆసుపత్రికి వెళ్తుండగా పెరవలి సెంటర్‌లో ఇసుక ర్యాంప్ నుంచి జాతీయ రహదారి మీదికి వస్తున్న ఇసుక లారీని వెనుక వైపు నుంచి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ఉన్న ఇద్దరు గాయాలపాలయ్యారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం..సూర్య భగవాన్ తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో రెండిళ్లు దగ్ధం

ప్రజాశక్తి - దేవరపల్లి

మండలంలోని దుద్దుకూరు గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల రెండు పూరిల్లు దగ్ధమైన సంఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు మరియు రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. దుద్దుకూరు గ్రామంలో మంగిన రామలక్ష్మి, కాండ్రకోట సోమరాజుకు చెందిన ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ ప్రమాదం జరగడం వల్ల ఇంట్లో ఉన్న నగదు, ముఖ్యమైన పత్రాలు, గృహపకరణాలు, దుస్తులు పూర్తిగా కాలి బూడిద అయ్యాయని సుమారు రూ.10 లక్షల రూపాయల వరకు నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. ఈ ప్రమాదం వలన రెండు కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలారు. ప్రభుత్వం స్పందించి తమకు జరిగిన నష్టానికి సహాయం అందించాలని కోరారు.